[illegible]
...ను. ఆ కట్టుకొయ్య అన్నీ జ్ఞాపకం రావటం మొదలుపెట్టినై అక్కడ అబ్బూఖానుదగ్గిర బానిస జీవితం గడిపేకన్నా ఇక్కడ తోడేలుతో పోరి చనిపోవటమే చాలా ఉత్తమమని తలచింది. ఇంతలో చాందినీని పిలుస్తున్న శబ్దమాగిపోయింది వెనుక ప్రక్క యేదో చప్పుడయింది. వెనక్కు తిరిగి చూచింది చాందిని. ఇంకేముంది.—తోడేలు రానే వచ్చింది!

తోడేలు తన నెట్లాగైనా చంపి తింటుందను కుంది చాందిని. అందుకని దాంతో అనవసరంగా పోట్లాడి ఎందుకు చావాలను కొన్నది మొదట్లో. కాని చివరకు దాంతో తనకు శక్తిసామర్థ్యాలున్నం తవరకూ వీరావేశంతో పోట్లాడిమరీ చచ్చిపోదా మని నిశ్చయించుకుంది. పాపం! దానికేం తెలుసు తోడేలు శక్తిసామర్థ్యాలు? కాని తోడేలుకు మేకలు చంపలేవని మాత్రం తెలుసు!

తోడేలు చాందినీమీద పడింది చాందిని కూడా హోరాహోరీగా పోట్లాడటం మొదలుపెట్టింది ధైర్యంవిడనాడక అప్పుడప్పుడూ నక్షత్రాల వంక చూచి ఈవిధంగానే ఉదయందాకా జరగాలని ప్రార్థిస్తువుండేది దేవుని.

నక్షత్రాలన్నీ ఒక్కొక్కటి మాయమైనవి. చివరి సమయంలో చాందిని ఉత్సాహం కొద్దీ పోట్లాడుతోంది. తోడేలుకు జాలివచ్చింది అయినా ఇంకా రెండూ పోట్లాడుతూనే వున్నాయి

ఇంతలో దూరాన కోడికూసింది క్రింద . ఊళ్ళో మసీదులో నమాజ్ వినబడుతోంది చాందిని అల్లాను అనేకసార్లు తల్చుకుంది 'అల్లా హో అక్బర్' అని తల్చుకొంటూ ఉండ గానే చాందిని క్రిందపడిపోయింది తోడేలు చాందినీని ,,

కొండమీద పక్షులు రాత్రంతా పోట్లాడి చాం దినీ చచ్చిపోవటం చూచినై అన్నీ చాందినీ ఓడి పోయిందన్నాయి కాని ఒక ముసలిపక్షిమాత్రం చాందినీ గెలిచింది. తోడేలే ఓడిపోయిందంది ఇంతకీ ఎవరు గెల్చినట్లు?

## వెలి!

...ర్తను ఎన్నో ఊహాసౌధాలు నిర్మించు కున్నాడు. కాని తన ఆనందమయజీవితంలో అమాంతంగా గొప్పతుపాను చెలరేగు తుందని ఆయనకేం తెలుసు? ప్రేమ డోలికల్లోవూగి అమరగానాన్ని ఆనందాన్ని ఆస్వాదిస్తాననీ అనేకవిధాలా ఊహలు అల్లు కున్నాడు. అందరానిసుఖాన్ని ఆశించాడు. ఆశ నిరాశ అయింది! కాలచక్రం అతణ్ణి తల్లక్రిందులుచేసింది. ఒక్కసారిగా అతని గాలిమేడలన్నీ గుభాలున నేలగూలినై .. అతని హృదయాకాశంలోని ఆశాతార అంత రించింది!! తన ప్రణయసామ్రాజ్యానికి అధి దేవతగాజేసి ఆనందిద్దామని ఎవర్ని ఎన్ను కున్నాడో వార అతణ్ణి విచారసాగరంలో మునకలేసేట్టు చేసివేశారు!! ఆ ప్రణయాధి దేవతయే—ఆ కట్టుకున్నయిల్లాలే అధర్మ పత్నియే—చెప్పకుండా మాయమయ్యింది పాలేరుతో ఎక్కడికో? ఫలానా ఫలానా —అని ఊరంతా టాం టాం అయి పోయింది!!! లోకానికి మూకుడెయ్యగలమా?? . ఊరంతా అట్టుడికినట్లుడికిపోయింది! దేశమంతా కోడైకూస్తూంటే — కుమిలి కుమిలి పొయ్యాడతను. నలుగురి నోళ్ళల్లో నానాల్సిన గతి పట్టిందతనికి నలుగురిలో న్యూనత! వాళ్ళూవీళ్లూ అనుకునే అన్యాయపు మాటలు—అతని కోమలహృదయాన్ని పరాపరా కోసివేశినై. అవును!! కాకుల్లాంటిది లోకం! ముందూవెనకా తెలీక తెగవాగుతారు!. కనికరమనే మాట నలుపో తెలుపో యెఱుగని స్వార్థపరత్వసంఘం అతణ్ణి దూషించింది! వేధించింది!! వీధిలో నడుస్తూంటే వేలెత్తి వెక్కిరించింది!!ఎక్కడ చూసినా అతడి గుసగుసలే! అమ్మలక్కలంతా 'ఆహా' అంటే 'ఊహూ' అన్నారు!! కడకి ఆ స్వార్థసంఘీయులు అతణ్ణి 'వెలి'వేశారు. వెలి! అబ్బా వెలి! ఆమాటలలో ఎంత క్రూరత్వం—రాక్షసత్వం—అపుపిస్తుంది !, వెలి! ఎక్కణ్ణుంచి?—ఎందుకు?..తాను సంఘానికి చేసిన చెడుగేమిటి?— అనే ప్రశ్నల్తో అతనిహృదయం కలవరించింది!!! పలవరించింది! దయాదాక్షిణ్యం లేని సం ఘంలో తనకి తావు లేక పోయింది .అతను అధోలోకాని కణగిపోయినాడు. అతని జీవితం 'ఎడారి ప్రయాణం!'—దుర్భరం!! 'అధఃపతితము!!! దాంతో సంచంపట్టాడు— వెలి! వెలి!! నవ్వుకున్నాడు. వెఱ్ఱినవ్వు! అర్థంలేనినవ్వు !!! ఆ నవ్వులోనే పువ్వు ముకుళించింది!

## ఒక్కమూర మాత్రమే

ఒక గ్రామంలో ఒక ధనవంతుడుండేవాడు. బుద్ధిహీనుడు. ధనాన్నిచూచి పొంగి పోర్ల పడతాడు. అందరు చదువుకోవడం, ఉద్యోగంచెయ్యడం ధనంకోసంమేని అను కునేవాడు పేదవార్ని గౌరవించేవాడుకాదు

ఆ గ్రామంలో ఒక సాహెబుండేవాడు పేదవాడు చదువుకున్నవాడు యుక్తిపరుడు. అతడు ధనవంతుని యింటికి వెళ్ళాడు ధన వంతుడు దర్జాగా బల్లమంచంమీద తాంబూలం సేవిస్తున్నాడు పూలరంగడిలా.

సాహెబుగారు బల్లమంచంమీద చతికిల బడ్డారు వెళ్ళగానే—ధనవంతుడిలా ఆలో చించాడు. "అరే! యీ బిచ్చగాడు నాతో సమంగా కూర్చున్నాడే" కోపం ఆగిందికాదు.

అతడు సాహెబుగార్ని "ఏమండీ! మీకూ పశువుకి ఏమి భేదముంది" అన్నాడు.

సాహెబు తనకూ ధనవంతుడికి మధ్య వున్నస్థలం కొలిచాడు. నవ్వుతూ "ఒక మూరమాత్రమే" అన్నాడు.

—రమణ మూర్తి.